17 సూర్య
చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా
ఆదివారం | 28 జనవరి 2024 | పేజీలు 8

# పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

## హైకోర్టు జడ్జి రాఘునందన రావు



మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి రాఘునందన రావు

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కేసులను తోరగతిన పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి జస్టిస్ రావు రాఘునందన రావు పేర్కొన్నారు.జిల్లా ప్రదాన న్యాయమూర్తి ఇ. బీమారావ్ తో కలసి శని వారం ఉదయం జడ్పీ మీటింగ్ హాల్ నంది అడ్మినిస్ట్రేషన్ సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారమునకు సంబందించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యూడిషియల్ ఆఫీసర్స్ కు నిర్వహించిన కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

మిగతా 2లో

### నవరత్నాలు పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకున్న

# ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి



చెక్కును అందచేస్తున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి

- ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

నవరత్నాలు పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి అన్నారు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్**
నవరత్నాలు పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి మహి ళలను ఆర్థికంగా ఆదుకు ంటున్నారని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి అన్నారు. శనివారం కా ర్వేటినగరం మండల పరిషత్ కార్యాలయాల్లో 4వ విడత వై.యస్.ఆర్ ఆసరా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షుడు జరి గిం ది. డిఆర్డిఏ పిడి తులసి పాల్గొన్నారు.

మిగతా 2లో

### మహిళా అక్క చెల్లెమ్మలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకే

# 'ఆసరా'



చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్

- జన సంక్షేమమే.. జగనన్న ప్రభుత్వం లక్ష్యం
- స్వయం సహాయక సంఘాలకు రూ. 7,90,93,764 నిధులు విడుదల
- కుప్పంలో వై.యస్.ఆర్ ఆసరా 4వ విడుత సంబరాలలో... ఎమ్మెల్సీ కె.ఆర్.జె భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్

**కుప్పం, మేజర్‌న్యూస్:**
జన సంక్షేమమే మీరు ఎన్నుకున్న జగనన్న ప్రభుత్వం యొక్క లక్ష్యం అని, మీ సంక్షేమం కోసం నిరంతరం ఆ లోచన చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మనమంతా గుండెల్లో పెట్టుకోవాలని ఎమ్మెల్సీ భరత్ అన్నారు .ఎ ైయస్సార్ నాల్గో విడత ఆసరా కార్యక్రమంను ఎంపీ రెడ్డ ప్ప, ఎమ్మెల్సీ భరత్ , మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీ ర్ లు ప్రారంభించారు

మిగతా 2లో

### చంద్రబాబు సీఎం కావాలని...
## దివ్యాంగుడు తిరుమలకు పాదయాత్ర



చంద్రగిరి, మేజర్‌న్యూస్
అన్ని బాగున్న వ్యక్తులు తిరుమలకు శ్రీవారి మెట్టు ద్వారా నడిచి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. నడిచి వెళ్ళగలమా అంటూ ఆలోచిస్తున్నారు. కాళ్లు చేతులు బాగాలేని ఓ దివ్యాంగుడు శ్రీవారి మెట్టు మార్గం గుండా ప్రతి శనివారం తిరుమలకు పాదయాత్ర చేస్తూ తిరుమల శ్రీవారిని ప్రత్యేకంగా పూజలు చేస్తున్నారు

02

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బిసివై పార్టీ



మీడియాతో బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్

మిగతా 03

### తుఫాన్ వలన నష్టపోయిన
## రోడ్లు కరెంటు స్తంభాలను మరమ్మత్తులు చేయండి



తొట్టంబేడు, మేజర్‌న్యూస్
మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని వైయస్సార్ పార్టీ నేత, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు

02

### గోవింద సంకీర్తనలతో మారుమ్రోగిన

# తిరునగరం



08 బల్లో

**కమలాకుచ చూచుక కుంకమతో**
**నియతారుణి తాతుల నీలతనో ?**
**కమలాయత లోచన లోకపతే**
**విజయీభవ వేంకట శైలపతే**

శనివారం రోజు శ్రీ వెంకటేశ్వరస్వామికి అత్యంత ఇష్టమైన రోజు. ఈరోజు భక్తి శ్రద్ధలతో స్వామివారిని పూజించి వెంకటేశ్వర స్వామి స్తోత్ర పారాయణ చేస్తే అద్భుత ఫలితాలను ఇస్తాడని భక్తుల నమ్మకం..ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అడుగడుగునా భక్తిభావం కనబడుతుంది....నిత్య గోవిందా నామ స్మరణ వినిపిస్తుంది..రాయలసీమ రంగస్థలి కళాకారులు ప్రతి శనివారం నగర సంకీర్తన చేయాలని సంకల్పించారు. ఈ వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తనలు చేస్తూ గోవిందరాజ స్వామి ఆలయ మదవిధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ పర్యటించారు.

# లిల్లిలో లొల్లి




- చౌడేపల్లిలో 3కోట్లు హాంఫట్
- చౌడేపల్లిలో ఏజెంట్లు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్**

మండలంలోని గడ్డం వారి పల్లి గ్రామపంచాయతీ బత్తలాపురంలో లిల్లీ ఆప్ ఏజెంట్లు, 5కోట్లరూపాయలు మింగేసిన లిల్లియాప్-పత్తాలేని సిబ్బంది - లబోదిబోమంటున్న బాధితులు కుంచమ్మ కూడబెడితే .....మంచమ్మ మాయం చేసిందంట అన్న నానుడి నిజమైంది. ఇంట్లో భర్తలకు, భార్యలకు, తల్లిదండ్రులకు తెలియకుండ ఎవరికి వారు పొదుపు చేసుకున్న సుమారు 5కోట్లరూపాయలను పుంగనూరులో లిల్లియాప్ మింగేసింది. ఒకొక్కరు రూ.500లకు తక్కువ లేకుండ డిపాజిట్ చేస్తే ఆవిలువ సరుకులు ఇస్తాం...ఆ సరుకులు మేమే అమ్ముతాం.

### జయహో బీసీ బహిరంగ సభ...
### తిరుమల్ రెడ్డి



రామచంద్రాపురం,మేజర్ న్యూస్ ..రామ చంద్రాపురం లో తెదేపా జ యహో బీసీ సభకు ఏర్పాట్లు చేస్తు న్నారు. రామచంద్రపురం మండల కేంద్రంలో తెదేపా జయహో బిసి సభను ఆది వారం నిర్వహించినట్లు తెదేపా మండల అధ్యక్షుడు తిరుమ లరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు లో భాగంగానే సభ ఏర్పాట్లు పనులు ము మ్మరంగా చేస్తున్నారు . కార్యక్రమంలో జనార్దన్ చౌద రి నరస ంహారెడ్డి ధనంజయ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఢిల్లీ నాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### జగన్నాథ రెడ్డి కుటుంబానికి రూ.5 లక్షల
### వైఎస్సార్ భీమా : తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన జగన్నాథ రెడ్డి కుటుంబానికి వైఎస్సార్ భీమా ఆర్థిక భరోసా కల్పించింది. శని వారం శానంబట్లలోని జగన్నాథ రెడ్డి నివాసం వద్ద కు వెళ్లిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటు ంబ సభ్యులకు రూ.5 లక్షలు వైఎస్సార్ భీమా నిధు లు అందజేశారు. సంపా దించే కుమారుణ్ణి కోల్పో యామని కంటతడి పెట్టు కు న్న కుటుంబ సభ్యు లను మోహిత్ రెడ్డి ఓదార్చారు. ఏ అవసరం వచ్చినా మేమంతా అండగా ఉంటామని హా మీ ఇచ్చారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మా ట్లాడుతూ.. వైఎస్సా ర్ భీమా నిరుపేదలకు ఆసరాగా ని లుస్తోందన్నారు. కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబానికి వైఎస్సార్ భీమా రూ.5 లక్షల వరకు వర్తింపజేస్తున్నట్లు వివరించారు.

## ఎన్నికల వేళ కుల గణన ఎందుకు ద
## జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఎన్నికల వేళ శ్రీకాళహస్తిలో కుల గణన గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి అని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ డిమాండ్ చేశారు.ఈ సదర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, వాలంటీర్ల ద్వారా వైసీపీ ప్రభుత్వం సేకరిస్తున్న కుల గణన, ఇతర వివరాలను ఏ కంపెనీ వారు భద్రపరుస్తారో అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలి అని డిమాండ్ చేశారు. కులగణన మీ ఉద్దేశం ఐతే, మరి మీకు ఉపకులం, ఆదాయం, భూమి యాజమాన్యం వివరాలు, కోళ్లు, మేకలు, ఆవులు, గేదలు ఇవన్నీ ఎందుకు అని అన్నారు..ఇది రాజ్యాంగం మా అంద రికి ఇచ్చిన ఆర్టికల్ 21 ప్రకారం చెప్పిన వ్యక్తిగత గోప్యత, భద్రతా, స్వేచ్ఛ హరించడం కాదా బీహార్ ప్రభుత్వం చేసిన కులగణన, సుప్రీమ్ కోర్టులో ఉన్న నేపధ్యంలో సుప్రీం కోర్ట్ తన తీర్పుని ప్రకటించక ముందే మీరు మీ స్వీయ ప్రయోజనాలకు ఎందుకు ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారు? ఇలా సేకరించిన డేటా ఏ విధమైన దుర్వినియోగం జరగకుండా మీరు తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? అని రాష్ట్ర ప్రజలకు తెలియచేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.

### తుఫాన్ వలన నష్టపోయిన
## రోడ్లు కరెంటు స్తంభాలను మరమ్మత్తులు చేయండి

తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :తొట్టంబేడు మండలంలో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని వైయస్సార్ పార్టీ నేత, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొట్టంబేడు మండల పరిధిలో కొత్తకండ్రిగ, కంచనపల్లె రహదారిని శనివారం ఆయన పరిశీలించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా కొత్తకండ్రిగ, చిటతూరు, కంచనపల్లె మధ్యలో పలు చోట్ల రహదారి బాగా దెబ్బ తినిందన్నారు. ఇక ఇదే మండలంలోని గుండేలిగుంట, చోడవరం, చేమూరు, చియ్యవరం,కాసరం మార్గంలో రహదారి ఎక్కడ చూసినా దెబ్బతినిందన్నారు. రోడ్లు దెబ్బతిని సుమారు 50రోజులు అవుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మరమ్మతులకు చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఇలా నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది అని పేర్కొన్నారు.అధికారులు ఇకనైనా స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని కలవగుంట భరత్ రెడ్డి కోరారు.

### రేషన్ పంపిణీ తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

కుప్పం, మేజర్‌న్యూస్:మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఇంటిం టికి రేషన్ పంపిణీ నీ చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, సివిల్ సప్లైస్ క ార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస మూ ర్తి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సు ధీర్ శనివారం తనిఖీ చేశారు. రే షన్ పంపిణీలో ఎలాంటి అవక తవకలు నిర్లక్ష్య ంగా వ్యవహరి ం చిన చర్యలు త ప్పవని ఎమ్మెల్సీ హెచ్చరించారు.

### మానవత్వం చాటుకున్న మణి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం రైల్వే స్టేషన్ సమీపంలో నాలుగు రోజుల క్రితం గుర్తుతెలియని మహిళ రైలు కింద పడి చనిపోయింది. మృతురా లి తరుపున బంధువులు ఎవరూ రాకపోవడంతో కుప్పం రైల్వే పో లీసులు డి.కే పల్లి మాజీ సర్పంచ్ మణికి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన మణి అనాధ శవానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.

### జిల్లా స్థాయికి
### పెద్దపంజాణి బ్యాడ్మింటన్ బాలికల జట్టు

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :పలమనేరు నియో జక వర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర బాడ్మింటన్ బాలికల వి భాగంలో జరిగిన పోటీలలో జిల్లాస్థాయికి పెద్దప ంజాణి మండలం నాగిరెడ్డిపల్లె పంచాయతీకి చెంది న జట్టు ఎంపికైనట్లు పలమనేరు ఎంపీడీఓ విద్యా సాగర్ తెలిపారు. శనివారం పలమనేరులో జరిగిన నియోజకవర్గం బ్యాడ్మింటన్ బాలికల విభాగం పో టీలలో పెద్దపంజాణి, గంగవరం, వికోట, బైరెడ్డి పల్లి, పలమనేరు జట్లు పాల్గొనగా పెద్దపంజాణి జ ట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపి కైనట్లు తెలిపారు. పలమనేరు ద్వితీయ, బైరెడ్డిపల్లి తృతీయ స్థానాలలో గెలుపొందినట్లు తెలిపారు. బాలుర బాడ్మింటన్ విభాగంలో పలమనేరు, గంగ వరం, పెద్దపంజాణి, వికోట, బైరెడ్డిపల్లి మండ లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా బైరెడ్డిపల్లి మండలం జట్టు ప్రథమస్థానంలోనూ, పలమనేరు మండలం ద్వితీయ స్థానంలోనూ, పెద్దపంజాణి మండలం తృతీయ స్థానంలోనూ గెలుపొందినట్లు తెలిపారు. త్వరలోనే గెలుపొందిన జట్లకు నగదు బహుమతి కూడా అందజేయడం జరుగుతుం దన్నారు.

## చాయాపురంలో అభయ ఆంజనేయ స్వామికి పూజలు



### పెద్ద ఎత్తున శని భగవానునికి తైలాభిషేకాలు,,

**రిామచంద్రాపురం,మేజర్ న్యూస్ :** రామ చంద్రాపురం మండలం రాయలచె రు వుకు సమీపంలోని చాయాపురంలో వెల సి ఉన్న శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూ జలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం స్వామి ఛాయాదేవి సమేత శని భగవానునినీ సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. శనివారం సందర్భంగా పలువురు భక్తులు తైలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించి , దీపాలు వెలిగించారు చేపట్టారు. నవగ్రహ దోష నివారణ, శాంతి హోమాలు, అఖండ భ జన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహి ం చారు. శనివారం నాడు శనీశ్వర భగవా నునికి నువ్వుల తైలాభిషేకం నిర్వహిం చటంలో ఉన్న ప్రత్యేకతను అర్చకులు ఉంగరాల సుబ్రమణ్య స్వామి భక్తులకు వివరించారు.శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సం దేహ నివృత్తి చేశారు.

### మొదటిపేజీతరువాయి....

## మహిళా అక్క చెల్లెమ్మలకు ఆర్థిక చేయూతనిచ్చేందుకే 'ఆసరా'

. మొదటగా వైయస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసారు.మున్సిపల్ 25 వార్డులకు సంబందించి స్వయం సహాయక సంఘాలకు ఏడు కోట్ల తొంబై లక్షల తొంబై మూడు వేల ఏడువందల అరవై నాలుగు రూపాయాలు 7,90,93,764/- రూ నిధులకు ఎం.పీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ చేతులు మీదుగా విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని కొనియాడారు.అక్క చెల్లెమ్మలకు ఆర్థికంగా చేయూతనిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, అమ్మ ఒడి తదితర సంక్షేమ పథకాలను సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు.మహిళా పక్షపాతిగా ఉన్న జగనన్నకు రానున్న ఎన్నికల్లో మహిళలందరూ అండగా ఉండాలన్నారు.మహిళలను లక్షాధికారులను చేస్తామని ప్రజాసంకల్పయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరిటే ఇస్తూ మహిళాలోకంపైనే సిఎం నమ్మకం పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ కె. ఆర్. జె భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కేసుల ను తొందరగా పరిష్కరించాలని సంబంధిత జ్యూడిషియల్ ఆఫీసర్స్ ను ఆదేశిం చారు. ఎక్కువ కేసులు పరిష్కరించిన న్యాయ మూర్తులను ఈ సందర్భంగా అభినందించారు. సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం కోసం అవసరం అయ్యితే విశ్రాంతి న్యాయమూర్తులు సలహాలు సూచనలు తీసుకొని కేసులో పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ 13 మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి వివిధ రకాల కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా లో కోర్టు భవనాలు మరియు జడ్జిల క్వాటర్స్ నిర్మాణాల పనులకు సంబంధించి వివరాలను హైకోర్టు జడ్జికి వివరించారు.అంతకు ముందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి జస్టిస్ రావు రాఘునందన రావు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.షన్మోహన్ జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ,జడ్పీ సీఈ ఓ యం. ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ చిన్నయ్య ఆర్ %డ% బి అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా కలసిన బొకే అందజేసి సన్మానించారు.ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్,

**8 వ అదనపు జిల్లా జడ్జి, ఎస్.శ్రీదేవి...**

అదనపు సీనియర్ సివిల్ జడ్జి,శ్రీమతి ఎస్. పి. డి. వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి.డి.ఉమా దేవి,1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, 3వ అదనపు1వ తరగతి మేజిస్ట్రేట్,. ఎస్. శ్రీనివాస్ మూర్తి, 4వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ షేక్ బాబ జాన్ .స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కీర్తన, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు సీనియర్ జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు సీఎం కావాలని...
## దివ్యాంగుడు తిరుమలకు పాదయాత్ర

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :.** వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండ లం పెరుమాళ్ళ పల్లి గ్రామానికి చెందిన జీవన్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి వికలాంగుడు. పుట్టుక నుంచి దివ్యాంగుడుగా ఉన్నాడు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇటువంటి చేత కార్యక్రమాలు నిర్వహించలేదని, సబ్సిడీ రుణాలు ఎత్తివేయడంపై నిరాశ చెందిన ఆయన ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటమి చెందాలని కోరుకుంటూ, అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, చంద్రగిరి నియోజకవర్గం లో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుంటూ ప్రతి శనివారం తిరుమలకు పాదయాత్ర చేస్తు న్నారు. పాదయాత్రకు అవటితనం అడ్డు రాదని తెలియజేస్తూ శ్రీవారి మెట్టుకుండా మెట్టు మె ట్టుకు పూజలు చేస్తూ తిరుమలకు వెళ్లి బేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అఖండలం వద్ద కొబ్బరికాయలు కొట్టి శ్రీవారికి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో గత రెండు నెలలుగా పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర ప్రారంభంలో శ్రీవారి మెట్టు సమీ పంలో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి పాద యాత్ర చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు తిరుమల పాదయాత్ర చేస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలోని వికలాంగులకు అందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లుగా ఆయన చెప్పారు.

**లిల్లిలో లొల్లి ....**వచ్చిన లాభం రోజుకు ఒకొక్కరికి రోజు రూ.23 లు 53 రోజులు ఇస్తాం...అలా రూ.2600 ఇస్తామంటు అమాయక ప్రజలను మోసం చేసిన లిల్లియాప్‌లో కోట్లాది రూపాయలను ప్రజలు డిపాజిట్లు చేశారు. పట్టణంలోని దోబీకాలనీలో గుర్గావ్‌ప్రాంతానికి చెందిన లిల్లియాప్‌కు మేనేజింగ్ డైరెక్టర్ అంటు ఎం.నౌహీరాబేగం యాప్ కార్యాలయాన్ని గత ఆరు నెలల క్రితం ప్రారంభించారు. ప్రజలకు సరుకులు విక్రయించడం, లాభాలను ఎప్పటికప్పుడు జమ చేయడం, ఎజెంట్ల ద్వారా చేశారు. ఈ విషయాలపై ప్రచా రాలు చేపట్టి పుంగనూరు, చౌడేపల్లె, మదనపల్లె, తిరుపతి, పలమనేరు, చిత్తూరు ప్రాంతా లల ోని వారు కూడ తమ ఇండ్ల వద్దనే లిల్లియాప్‌లో డిపాజిట్లు చేశారు.ఇలా ఆశపడ్డ ప్రజలు సు మారు 2వేల మంది తమ శక్తి మేరకు యాప్ ద్వారా డిపాజిట్లు చెల్లించడంతో కంపెనీకి సు మారు రూ.5 కోట్ల మేరకు వసూలు చేసి, ఈనెల 18 వ తేదీ నుంచి డబ్బులు చెల్లించకుం డ చేతులెత్తేసింది. దీనిపై నౌహీరాబేగం సరైన సమాధానం ఇవ్వకుండ దాట వేయడం జరి గింది. రోజులు గడుస్తున్న ప్రజలకు డబ్బులు జమ కాకపోవడంతో బాధితులు ఆందోళ నకు దిగారు. కంపెనీ నుంచి సరైన సమాధానం లేకపోవడంతో బాధితులు శుక్రవారం సా యం త్రం సీఐ రాఘవరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో నౌహీరాబేగం కూడ పోలీ స్స్టే షన్‌కు వచ్చి యాప్ యాజమాన్యాన్ని డబ్బులు చెల్లించామని కోరిన ఫలితం లేదని కొత్త్‌డ్రా మాకు తెరతీస్తూ ప్రజలను మరోసారి మోసగించేందుకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులపై పోలీసులు దర్యాప్తు ప్రారంభి ంచారు.

### నవరత్నాలు పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా ఆదుకున్న
# ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి, బి.సి ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పేద మహిళలను వారి కుటుంబాలను నవరత్నాలు పథకం ద్వారా ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఒక కొడుకుగా, మేనమామగా, అన్నగా, మనవడిగా, తమ్ముడిగా సేవ లందిస్తున్నారన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన అందిస్తున్నామని, సాంకేతిక విద్యానంలో విద్యా బోధన కొరకు 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు ఉచితంగా అందించడం జరుగుతున్నదన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించి ఇళ్ళు నిర్మించుకో వడానికి సహాయం చేస్తున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తున్నరన్నారు. 4వ విడత వై. యస్. ఆర్ ఆసరాలో భాగం గా మెగా చెక్కులను ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, మండల్ కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు ఆనంద్, దనశేఖర్ యాదవ్, మురుగయ్య, కమలమ్మ, నందిని, సర్పంచులు ధనంజయవర్మ, దివ్య, సుందర్ రాజ్ ఆదాం, తులసి కృష్ణ యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోపి, కృష్ణాపురం జలా శయం మాజీ అధ్యక్షులు చందు రాజు, గోపి, పవన్ కుమార్ భారతి, మండల ఎంపీడీఓ మోహన మురళి, తాసిల్దార్ రవికుమార్ ఏపీఎం విజయ్ కుమార్, సంఘమిత్రాలు, డ్వాక్రా సంఘం పాల్గొన్నారు.

## శాముండేశ్వరికి డాక్టరేట్ డిగ్రీ ప్రధానం


శాముండేశ్వరి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**స్విమ్స్ యూనివర్సిటీలో బయో టెక్నాలజీ విభాగం పరిశోధన విద్యార్థి శాముండేశ్వరి ఇ.ఎల్.కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి.హెచ్.డి) పట్టాను ప్రధానం చేసినట్లు స్విమ్స్ డైరక్టర్ డాక్టర్ అర్ వి కుమార్ తెలిపారు. శాముండేశ్వరి ఇ.ఎల్. అల్లైడ్ హెల్త్ సైన్స్ స్ విభాగం క్రింద బయోటెక్నాలజీ ఇన్ విట్రో జనరేషన్ ఆఫ్ కొండ్రోసైట్స్ ఫ్రమ్ హ్యూమన్ హెమటోపోయిటిక్ స్టెమ్ సెల్స్ అనే అంశంపై పరిశోధనను నిర్వహించారు. స్విమ్స్ బయో టెక్నాలజీ విభాగం చీఫ్ గైడ్ ప్రొఫెసర్, విభాగాధిపతి డా. పి.వి .జి.కె.శర్మ పర్యవేక్షణలో శాముండేశ్వరి ఇ.ఎల్. సమర్పించిన ఈ గ్రంధాన్ని యూనివర్సిటి బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పి.హెచ్.డి.డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. వనజాక్షమ్మ శనివారం అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి శాముండేశ్వరికి స్విమ్స్ ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, డీన్ డా. అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, ఆర్.ఎం.ఓ. డా. కోటిరెడ్డి వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి


నివాళులు అర్పిస్తున్న ఉపముఖ్యమంత్రి

**కార్వేటినగరం,మేజర్‌న్యూస్:** :కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం గ్రామానికి చెందిన ఆనంద టైలర్ కుమారుడు ఉదయ్ కుమార్, రోడ్డు ప్రమాదంలో గాయపడి స్విమ్స్ ఆసుపత్రి నుంచి చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఉదయ్ కుమార్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి పరామర్శించారు. ముదుపులు గ్రామానికి చెందిన చంద్ర తల్లి అనారోగ్యంతో మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చందు రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణ యాదవ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మార్కొండ నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

**ఐరాల, మేజర్ న్యూస్:**పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం, బైటపల్లె పంచాయతీ, మద్దిలయ్యగారిపల్లె గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ దొరస్వామి నాయుడు చిన్నాన్న గారైన డి.మార్కొండ నాయుడు(85) భౌతికకాయంను శనివారం ఉదయం పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలికిరి మురళి మోహన్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ , టి.ఎన్.యూ.సీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, స్థానిక ముఖ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పెద్దిరెడ్డిచే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పుంగనూరులో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారు. మంత్రి పెద్దిరెడ్డి గూడూరుపల్లి వద్ద జగనన్న కాలనీల ఇండ్ల పట్టాలను 600 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అలాగే నెక్కుందిలో గల అగిస్తేశ్వర స్వామి ఆలయంలో సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తారు. అలాగే పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డులో నూతన ఆర్డిఓ కార్యాలయానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి నేరుగా రాంపల్లి వెళ్లి మసీదును ప్రారంభిస్తారు. అలాగే గూడూరుపల్లి వద్దకు వచ్చి అక్కడ నిర్మించనున్న బ్రాహ్మణ కమ్యూనిటీ భవనము, రోటరీ, మానవతా, స్వచ్ఛంద సంస్థల భవనం, రైతు భవనంతో పాటు సెబ్ కార్యాలయాల పనులను భూమి పూజ చేయనున్నారు. అలాగే పలు వివాహ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష శనివారం తెలిపారు. . ప్రతి ఒక్కరూ మంత్రి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# యువగళం పాదయాత్ర ఒక చరిత్ర

### స్వామి వారి ఆశీర్వాదం ప్రజల దీవెనలతోనే యువగళం పాదయాత్ర విజయవంతం

**తిరుమల, మేజర్‌న్యూస్:**నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టి సంవత్సరం విజయవంతంగా పూర్తి కావడంతో నారా లోకేష్ పై అక్రమ కేసులు, వాలంటీర్లను అక్రమ కేసులు నుండి బయటకు రావడంతో తెదేపా వాలంటీర్ల కో ఆర్డినేటర్ రవి నాయుడు ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం ఎదుట 206 కొబ్బరి కాయలు కొట్టి స్వామివారికి మ్రొక్కు లు తీర్చుకోనున్న యువత యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనం స్వామివారి ఆశీర్వాదం, ప్రజల దీవెనలతోనే పాదయాత్ర విజయవంతం అయిందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు. ఈ సందర్భంగా యువగళం వాలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలను కన్నీరు పెడుతున్న ప్రజలను ఆత్మహత్య చేసుకున్న యువతకు ధైర్యం చెప్పడానికి భరోసా ఇవ్వడానికి ఓదార్చడానికి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టాలని లోకేష్ నిర్ణయం తీసుకున్న వెంటనే ఈ పాదయాత్రను ఎలాగైనా జరగనివ్వడుదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి తెచ్చిందని అయినా లోకేష్ ప్రజా ఆశీర్వాదంతో స్వామివారి దీవెనతో ఇదే రోజు కుప్పంలో పాదయాత్ర మొదలు పెట్టారని అయితే పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని లోకేష్ మైకు లాక్కున్నారని, మాట్లాడుతున్న వెహికల్ ను సీజ్ చేశారు అనేక రకాలుగా పోలీసులు అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం లోకేష్ పాదయాత్ర చేస్తూనే వచ్చారని లోకేష్ పాదయాత్రలో అశేష ప్రజానీకం పాల్గొనడం చూసి తట్టుకోలేని ఈ ప్రభుత్వం కేసులు పెట్టడం మొదలుపెట్టిందని అయినా తగ్గకపోవడంతో లోకేష్ కి రక్షణగా ఉన్న వాలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడు మరియు వాలంటీర్ల పై హత్యాయత్నం కేసు నమోదు చేసి నలభై రోజులు జైల్లో పెట్టారని, యువగళం కోఆర్డినేటర్ కిలారి రాజేష్ పై కేసులు నమోదు చేశారని.. ఈ సందర్భంగా స్వామివారిని నేను ముక్కోడం జరిగిందని పాదయాత్ర విజయవంతంగా పూర్తయితే స్వామి వారి వద్దకు వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటున్నామని స్వామి వారి ఆశీర్వాదంతో లోకేష్ పాదయాత్ర కనివిని ఎరుగని రీతిలో విజయవంతమైందని అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ పాదయాత్ర సాగించారని ఇది ఒక నవ శకానికి నాంది అని గతంలో అనేకమంది పాదయాత్ర చేసినా లోకేష్ గారి పాదయాత్ర ఒక చరిత్రని 206 రోజుల్లో 3132 కిలోమీటర్లు నడవడం అనితర సాధ్యమని జగన్ మోహన్ రెడ్డి అడుగు అడ్డుకున్న ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన అదరక బెదరక పాదయాత్రను విజయవంతంగా లోకేష్ పూర్తిగా చేశారని అని ఆయన అన్నారు ఈ పాదయాత్ర ద్వారానే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అంతిమ గడియలు మొదలయ్యాయని ఈ పాదయాత్ర ముగింపు రోజే జగన్మోహన్ రెడ్డి పతనం డిసైడ్ అయిందని ఆయన తెలిపారు చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యమని ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, నియోజకవర్గం అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, దిలీప్ రాయల్, శ్రీరామ్ బాబి, రాఘవ, యువగళం వాలంటీర్లు త్యాగరాజు, మురళి, ఢిల్లీ బాబు, పూర్ణ, తిరుమల యువత ముని రాజ, రాజేష్, ప్రసాదు, లీల హరి, వెంకీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


టెంకాయలు కొడుతున్న యువగళం నేతలు

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బిసివై పార్టీ

### మీడియాతో బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్


మాట్లాడుతున్న రామచంద్ర యాదవ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**ఆంధ్ర ప్రదేశ్‌రాష్ట్రంలో భారత చైతన్య యువజన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారిందన్నారు ఆ పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్. శనివారం రాజమండ్రికి వెళుతున్న ఆయనకు మార్గమధ్యంలో శ్రీకాళహస్తిలో పార్టీ నేతలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేణుగోపాలస్వామి ఆలయంలో వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 31న పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా కమిటీలను ప్రకటిస్తామన్నారు. త్వరలోనే నియోజకవర్గం ఇన్చార్జి లను ప్రకటిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికలల్లో బిసివై పార్టీ కీలకం కాబోతోందన్నారు. అసెంబ్లీలోనూ బిసివై పార్టీ ప్రాతినిధ్యం వహించబోతోందన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది బిసివై పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో యువత కోసం, రైతుల కోసం, మహిళల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిందన్నారు. అలాగే రాష్ట్ర రాజకీయాల్లో బిసివై పార్టీ చరిత్ర తిరగరాయబోతోందన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల పాలన చూశామని రాష్ట్రంలో ఆ రెండు పార్టీలు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి ఒక బలమైన అభ్యర్థిని బరిలో దింపబోతున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజల మద్దతుతో బిసివై పార్టీ బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా మారబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి బిసివై పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఫ్రిధ్‌ను పరామర్శించిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**పాకాల/చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** పాకాల మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ కొడుకు అఫ్రిద్‌ను తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అఫ్రిద్ మెరుగైన వైద్యసేవలు నిమిత్తం తిరుపతిలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. శనివారం ఆసుపత్రికి చేరుకున్న మోహిత్ రెడ్డి అఫ్రిద్ కు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడిన తుడా చైర్మెన్ మునీర్ మాకు అత్యంత సన్నిహితులని, ఆయన కుమారుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధపడుతున్న మునీర్‌ను మోహిత్ రెడ్డి ఓదార్చారు. త్వరగా కోలుకుంటాడని భరోసా కల్పించారు. మోహిత్ రెడ్డి వెంట పార్టీ మొగరాల డివిజన్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

## "ఎన్నికలకు సన్నద్ధం కండి"

**కుప్పం, మేజర్‌న్యూస్:**2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఎన్నికలకు సన్నద్ధం కావాలని టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మండలం కంగుంది ఏడవ క్లస్టర్ ఇంటగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సార్వత్రిక టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని మళ్లీ చంద్రబాబు సీఎం అవుతారన్నారు.


మాట్లాడుతున్న పార్టీ శ్రేణులు

## శానంభట్లలో రూ.9 లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం

### - భూమిపూజ చేసిన తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి- రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు



భూమిపూజ చేస్తున్న తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** చంద్రగిరి మండలం శానంభట్ల గ్రామ పంచాయతీ ప్రజల మెరుగైన ఆరోగ్యానికి సురక్షితమైన శుద్ధ నీటిని అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శానంభట్ల గ్రామ పంచాయతీలో ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి తుడా చైర్మన్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తమను ఎంతగానో ఆదరిస్తున్న శానంభట్ల గ్రామ పంచాయతీ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఇప్పటికీ రూ.4 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తుమ్మల గుంటకు మించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆదరించిన పంచాయతీ ప్రజలు 2024 లో కూడా ఆయన తనయుడిగా నన్ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఆర్వో వాటర్ ప్లాంట్‌కు స్థలాన్ని విరాళంగా అందించిన దాత నరసింహా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, నర్సింగాపురం సింగిల్ విండో చైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ యశోద శంకర్ యాదవ్, ఎంపీటీసీ భారతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీడి నెల్లూరు టిడిపి ఇంచార్జ్ థామస్ రాజకీయ అజ్ఞాని

**- ఉపముఖ్యమంత్రిని విమర్శించే అర్హత ఆయనకు లేదు - గృహ సారుదుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం ఆగ్రహం**


సుబ్రమణ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్** :ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి రాజకీయ జీవిత చరిత్ర తెలుసుకొని టిడిపి ఇన్చార్జి థామస్ మాట్లాడాలని పూర్తిగా అవగాహన లేక రాజకీయాలలో ఓనమాలు నేర్చుకోక మరొకరిపై నిందలు వేయడం ఎంత వరకు న్యాయమని వైఎస్ఆర్సిపి జెసిఎస్ మండల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం టిడిపి ఇన్చార్జ్ థామస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెదురకుప్పంలో శుక్రవారం సాయంత్రం జరిగిన టిడిపి బీసీ సభలో థామస్ అవగాహన లేని మాటలు మాట్లాడడం పై వైసీపీ నేత ఫైర్ అయ్యారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉంటూ రాజకీయాలలో సుమారు 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ ప్రయాణం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి జీవిత చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితవ పలికారు. నీలాగా టిడిపి ఇన్చార్జి ప్రకటన కోసం మాత్రమే సుమారు 30 కోట్లు చంద్రబాబు కాళ్ళ దగ్గర పెట్టి నియోజకవర్గంలోని కొందరు చోటా నాయకుల కాళ్లు పట్టుకొని ప్రాధేయపడి నియోజకవర్గానికి ఇన్చార్జి ప్రకటన తెచ్చుకున్న సంఘటన మరిచిపోయావా థామస్ అంటూ గుర్తు చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి వీడినప్పటి నుండి మొట్టమొదటి వ్యక్తిగా నారాయణస్వామి ఆయన చెంత చేరి వైయస్ జగన్ అన్నకు నమ్మిన బంటుగా రాజకీయాలు చేస్తున్నారే తప్ప నీలాగా స్వార్ధ, డబ్బులుతో రాజకీయాలు చేయలేదని హెచ్చరించారు. సుమారు మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం,ఐదు సంవత్సరాలు డిప్యూటీ సీఎంగా కొనసాగించడం అంత సులువు కాదు..!! డిప్యూటీ నారాయణస్వామి నీతి నిజాయితీకి మారుపేరు కాబట్టి ఆయనకు ఆ స్థానం దక్కిందని తెలియజేశారు. దళితుడైనప్పటికీ పార్టీలో ఉన్నత స్థాయిని ఇచ్చి రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకత పొందుపరిచిన జగనన్నకు నారాయణ స్వామి అన్న అనుచరులుగా ఉంటున్న మేమందరం గర్వపడుతున్నామని చెప్పారు. నారాయణస్వామి అన్న దగ్గర ఇసుక మాఫియా.. ఎర్రచందనం అక్రమ రవాణా.. అక్రమ సంపాదన చేసే నాయకులను దగ్గర చేర్చే మనస్తత్వం ఆయనకు లేదని స్పష్టం చేశారు. ఇప్పటికి కూడా నువ్వు ఇన్చార్జిగా ఉంటున్న నియోజకవర్గంలో పొత్తులో ఉన్న మీ పార్టీలు ఇంతవరకు ఎమ్మెల్యే అభ్యర్థిని ఖరారు చేయకపోవడంపై ఆంతర్యం ఏమిటని నువ్వు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. వైయస్సార్సీపి బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులను మార్పులు చేర్పులు చేసే సమయంలో ఇక్కడ కూడా మార్పులు జరిగాయని ప్రకటన మాత్రమే చేసినప్పటికీ ... థామస్ నీకు అవగాహన లేక నారాయణస్వామికి టిక్కెట్ లేదనడంపై నీ రాజకీయ పరిజ్ఞానం ఎంతో నియోజకవర్గ ప్రజలకు అర్థమవుతుంది. ఒకవైపు జనసేన మరోవైపు మీరు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారే మీరా... అధికార పార్టీ నాయకులను, డిప్యూటీ సీఎం కే నారాయణస్వామిని విమర్శించడమా.. ఒకరిని విమర్శించే సమయంలో మనం ఏమాత్రం రాజకీయాలు చేస్తున్నామన్న ఆత్మ పరిశీలన చేసుకొని విమర్శలు చేస్తే బాగుంటుందని లేకపోతే తగిన మూల్యం ప్రజల ద్వారా చెల్లించాల్సిన సమయం ఆసన్నమవుతుందని ఘాటుగా హెచ్చరించారు.

## రక్షణ కల్పించాలంటూ వినతి



మాట్లాడుతున్న ప్రేమ జంట

**చిత్తూరు అర్బన్, మేజ ర్‌న్యూస్**: ప్రేమించి పెళ్లి చేసుకున్నాం రక్షణ కల్పించండి అంటూ గుడిపాల మండలం నరహరి పేట పోస్ట్ వసంతాపురం పంచాయతీ, చెరువు ముందర ఊరుకు చెందిన ఓ ప్రేమ జంట శనివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు మీడియాను ఆశ్రయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న కాంచన, స్థానికంగా అదే గ్రామానికి చెందిన భారత్ ఇద్దరు ప్రేమించి వివాహం చేసుకున్నామని, కులాలు వేరు కావడంతో పెద్దలు వీరి వివాహానికి అంగీకరించడం లేదని కాంచన కుటుంబ సభ్యుల నుంచి తమకు ఆపద ఉన్నందున తమకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయం


విద్యా సామాగ్రిని అందిస్తున్న దాతలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ విద్యార్థులకు శనివారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. మర్రిపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్, రమ్యకృష్ణ దంపతులకు మారుడు నిశ్చల్ ఆనంద్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రితో పాటు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. స్థానిక ప్రధానోపాధ్యాయిని లీలావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అలాంటి వారి సేవ కార్యక్రమాలను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఆదర్శ దంపతులను శాలువాతో సత్కరించి వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది మరియు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐరాల ఎస్ఐ వెంకటేశ్వర్లు కు ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న ఎస్ఐ

**ఐరాల, మేజర్ న్యూస్**:75వ భారత గణతంత్ర సంధర్భంగా చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్ షన్మోహన్, చిత్తూరుజిల్లా ఎస్పీ రాశాంత్ రెడ్డి, చేతులు మీదగా శుక్రవారం ఐరాల ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలీసు శాఖలో తాను చేసిన సేవలు గుర్తించి తనకు ఉత్తమ అవార్డు అందజేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి,చిత్తూరు జిల్లా ఎస్పీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ఎస్ఐను సన్మానించిన పాస్టర్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్** :కార్వేటి నగరం పనిచేస్తున్న ఎస్సై దస్తగిరి సీఐగా పదోన్నతి పొందడంతో బీసీ కాలనీలో ఎలిసి బెతెల్ షారోన్ చర్చ్ పాస్టర్ ఆశీర్వాదం, పాస్టర్ బాబు ఘనంగా సన్మానించారు. ప్రజా ప్రతినిధులు కూడా సన్మానించారు


ఎస్ఐను సన్మానిస్తున్న పాస్టర్

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన చక్రవర్తి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు కూడా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ భక్తులు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శుక్ర వారం, శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శించిన
## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం


సుబ్బరాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉపముఖ్యమంత్రి

కేశవ కుప్పం పంచాయతీ మాజీ సర్పంచి గోపాల్ రాజు తన తండ్రి సుబ్బరాజు అనారోగ్యంతో మృతి చెందినతో, కర్మ క్రియల్లో ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు వీరి వెంట మండల కన్వీనర్ శేఖర్ రాజు, కృష్ణాపురం మాజీ జలాశ అధ్యక్షులు చందు రాజు. కుటుంబాన్ని ఓదార్చారు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలండర్, డైరీ ఆవిష్కరణ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్** :మండల విద్యా వనరుల కేంద్రంలో ఎస్టియు 2024 సంవత్సర క్యాలెండర్, డైరీ పెద్దపంజాణి మండల ఎస్టియు అధ్యక్షులు బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శి గురుప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు.మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ రెడ్డి , తులసీరామ్ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన ఎస్టియు పెద్దపంజాణి మండల కార్యవర్గాన్ని మండల విద్యాశాఖ అధికారులకు పరిచయం చేశారు. ఈసందర్భంగా ఎస్టియు మండల అధ్యక్షుడు బాబురెడ్డి మాట్లాడుతూ మండలం లోని విద్యాశాఖ అధికారులు, యూనియన్ల సమన్వయంతో విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యాభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ మాట్లాడుతూ 28వ తేదీ చిత్తూరు పట్టణంలో జరుగు ఎస్టియు చిత్తూరు జిల్లా కౌన్సిల్ సమావేశానికి పెద్దపంజాణి మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జయరామప్ప, సీనియర్ నాయకులు మారెళ్ళ భాస్కర్, ఎస్టియుమండల నాయకులు నారాయణస్వామి, అంజాద్ అలీ ఖాన్, శివప్రకాష్ బాబు, నాగరాజు, చంద్రశేఖర్ ,లక్ష్మీపతి ,శ్రీనివాసులు, బాలాజీ, బయన్న, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్పూర్తినిచ్చేలా విగ్రహాలు ఏర్పాటు
### కమిషనర్ హరిత


విగ్రహాలను పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్ళటానికి వారికి ప్రోత్సాహం ఇచ్చే విధంగా వివిధ వృత్తులలో రాణిస్తున్న 8 మంది మహిళల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాల ఏర్పాట్లను సుందరీకరణ పనులును కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విగ్రహాల ఏర్పడుతోపాటు ఫ్రీ లెఫ్ట్, ఆధునీకరణ, గ్రీనరీ ప్రాధాన్యత ఏర్పాటుతో పనులు త్వరగా పూర్తిచేయాలని డిఈ మహేష్‌కి సూచించారు. త్వరలో అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. మహిళలకు స్పూర్తినిచ్చేలా వివిధ రంగాల్లో రాణిస్తున్నారని వారి విగ్రహాలతో మరింత చైతన్యం రావాలని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## జాతీయ ఉపాధిహామీ పథకం ఎపిఓ సంధ్యారాణికి ఉత్తమ అవార్డు

**ఐరాల, మేజర్‌న్యూస్** : 75వ భారత గణతంత్ర దినోత్సవం సంధర్భంగా చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఎస్ షన్మోహన్ చేతులు మీదగా శుక్రవారం ఐరాల మండలం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఎపిఓ వి.సంధ్యారాణి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఎపిఓ వి.సంధ్యారాణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తాను చేసిన సేవలు గుర్తించి తనకు ఉత్తమ అవార్డు అందజేసిన చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


సంధ్యారాణికి అవార్డును అందచేస్తున్న దృశ్యం



# యువగళం పాదయాత్ర ఒక చరిత్ర...

- శ్రీవారి ఆశీర్వాదం.. ప్రజల దీవెనలతోనే యువగళం పాదయాత్ర విజయవంతం
- తిరుమల అఖిలాండపం వద్ద 206 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న రవి నాయుడు

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతమై ఏడాది పాటు కావడంతో తిరుమల అఖిలాండం వద్ద 206 టెంకాయలు కొట్టి టిడిపి రాష్ట్ర వలంటీర్ల కోఆర్డినేటర్ అనిమిని రవి నాయుడు మొక్కులు తీర్చుకున్నారు. శనివారం తిరుమల అఖిలాండం వద్ద రవి నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం అనంతరం వెలుపల మీడియాతో మాట్లాడారు. తిరుమల శ్రీవారి ఆశీర్వాదంతో ప్రజల దీవెనలతో నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర విజయవంతంగా ముగిసిందన్నారు. యువకుల పాదయాత్రలో నారా లోకేష్‌పై ఎన్నో అక్రమ కేసులు బనాయించినప్పటికీ వాటిని ఏమాత్రం లెక్క చేయకుండా పాదయాత్ర పూర్తి చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన కన్నీరు పెడుతున్న ప్రజలను ఆత్మహత్య చేసుకున్న యువతకు మనోధైర్యాన్ని, భరోసాను ఇచ్చేందుకు నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్ర చేపట్టేందుకు అప్పట్లో నిర్ణయం తీసుకున్నారన్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నో ప్రభుత్వ జీవోలను అప్పటికప్పుడు తెచ్చినప్పటికీ ప్రజా ఆశీర్వాదముతో స్వామివారి దీవెనలతోనే విజయవంతంగా పాదయాత్ర పూర్తి చేశారన్నారు. కుప్పంలో పాదయాత్ర మొదలైనప్పటి నుంచి పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని ఎన్నో కుట్రలు పన్నిన ప్రజా ఆశీర్వాదం ముందు అవేమీ లేక పని చేయలేదన్నారు. లోకేష్ పాదయాత్రలో అశేష ప్రజానీకం పాల్గొనడం చూసి తట్టుకోలేని ఈ ప్రభుత్వం కేసులు పెట్టడం మొదలుపెట్టిందన్నారు. అయినా తగ్గకపోవడంతో లోకేష్‌కి రక్షణగా ఉన్న వలంటీర్ల కోఆర్డినేటర్ రవి నాయుడు, వాలంటీర్ల పై హత్యాయత్నం కేసు నమోదు చేసి నలభై రోజులు జైల్లో పెట్టారని గుర్తు చేశారు., యువగళం కోఆర్డినేటర్ కిలారి రాజేష్ పై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని తాను ముక్కోడం జరిగిందని పాదయాత్ర విజయవంతంగా పూర్తయితే స్వామి వారి వద్దకు వచ్చి కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకుంటున్నామని స్వామి వారి ఆశీర్వాదంతో లోకేష్ పాదయాత్ర కనివిని ఎరుగని రీతిలో విజయవంతమైందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకం అవుతూ పాదయాత్ర సాగించారని ఇది ఒక నవ శకానికి నాంది అని గతంలో అనేకమంది పాదయాత్ర చేసినా లోకేష్ పాదయాత్ర ఒక చరిత్రని 206 రోజుల్లో 3132 కిలోమీటర్లు నడవడం అనితర సాధ్యమని జగన్ మోహన్ రెడ్డి అడుగు అడ్డుకున్న ఇబ్బందులు పెట్టిన కేసులు పెట్టిన అదరక బెదరక పాదయాత్రను విజయవంతంగా లోకేష్ పూర్తిగా చేశారని చెప్పారు. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, నియోజకవర్గం అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, దిలీప్ రాయల్, శ్రీరామ్ బాబి, రాఘవ,గోపి, జయ కృష్ణ, వంశీ, నాగరాజు, యువగళం వలంటీర్లు త్యాగరాజు, మురళి, ఢిల్లీ బాబు, పూర్ణ, గజేంద్ర, యల్లప, తిరుమల యువత ముని రాజ, రాజేష్, ప్రసాదు, లీల హరి, వెంకీ, నవీన్, ముని ప్రసాద్, మోహన్, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష పై చర్చ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని విద్యాసంస్థల్లో ప్రచారం అయ్యేలా చేయాలి

- బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టి బాబు డిమాండ్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం జనవరి 29వ తారీఖున ఉదయం 11 గంటలకు పరీక్ష పై చర్చ కార్యక్రమం ద్వారా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల విద్యా విధానం గూర్చి ఉపాధ్యాయులను, విద్యార్థులను వారి తల్లిదండ్రులతో సంభాషిస్తారని బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టి బాబు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలకు ప్రధాని సమాధానమిస్తారు. ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీ ప్రగతి మైదానం లోని భారత మండపం నుండి నిర్వహించే ఈ కార్యక్రమం అన్ని దూరదర్శన్ చానల్, ప్రధాన ప్రైవేట్ చానల్స్ ,రేడియో,యూట్యూబ్ లింకుల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుందని. చిత్తూరు జిల్లా పరిధిలోని ప్రతి గవర్నమెంట్, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలకు తగు ఉత్తర్వులు జారీ చేసి ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులచే వీక్షింప చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు ను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, మీడియా ఇంచార్జ్ రామభద్ర , మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి రెడ్డి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు దైవంతో సమానం...

- రూ.12 కోట్లతో శ్రీకాళహస్తి ప్రభుత్వ ధర్మాసుపత్రి ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** డాక్టర్లు దైవంతో సమానమని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100 పడగల ఆసుపత్రి ఆధునీకరణ పనులనుముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నుండి ఏఏ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఏర్పాటు చేసిన అన్ని వార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉత్తమ సేవలు అందించిన, ఉద్యోగస్తులను సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1999లో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి 100 పడక ఉండేదని, చుట్టుపక్కల మండలాల నుంచే కాక పక్క నియోజకవర్గాల నుంచి కూడా అనేకమంది రోగులు ఈ ఆస్పత్రికి రావడంతో, వంద పడకల ఆసుపత్రి చాలకపోవడంతో వెంటనే తమ ప్రభుత్వం నాడు నేడు పథకం కింద ఈ ఆసుపత్రిని ఎంపిక నాబార్డు కింద రూ. 12 కోట్లతో పనులను ప్రారంభించి నేడు అన్ని సౌకర్యాలతో



కూడిన 100 పడగల ఆసుపత్రిని నిర్మాణం జరిగిందని, ఈ ఆసుపత్రి నందు ఓపీ, అత్యవసర విభాగం, కాన్పుల వార్డు, చిన్నపిల్లల వార్డు, పోస్టు ఆపరేటివ్ వార్డు బాలింతలు, సూపర్డెంట్ కార్యాలయాలు, ఫార్మసీ, ఎక్స్‌రే ల్యాబ్‌లకు లాంటి అన్ని వసతులతో ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగిందని ఇక చుట్టుపక్కల నియోజకవర్గం నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించే విధంగా ఇక్కడ డాక్టర్లు కార్యాచరణ చేపడతారని తెలియజేశారు. శ్రీకాళహస్తి దేవస్థానం చెందిన స్కిట్ కళాశాలను జేఎన్టీయూ కాలేజీతో అనుబంధం చేసి స్కిట్ కళాశాల వైభవాన్ని తీసుకొని వస్తానని తెలియజేశారు. నాలుగున్నర సంవత్సరాలుగా కానరాని తెలుగుదేశం పార్టీ నాయకులు నేడు వాడ వాడల తిరుగుతూ ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దని, లోకల్ వ్యక్తి బియ్యపు మధుసూదన్ రెడ్డి కావాలా హైదరాబాద్ వాసి బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా కావాలా మీరే తెలుసుకోండి అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, భాస్కర్ ముదిరాజ్, చిట్టి వేలు జయగోపాల్, పీఎం చంద్ర, శివకుమార్ యాదవ్, పటాన్ ఫరీద్, డాక్టర్ శంకర్, మనీ నాయుడు, చందమామల కోటయ్య, మునిరెడ్డి, యానాదయ్య, జయ రామయ్య, పసల కుమార్, సాగిరాభి, సునీత సింగ్, ప్రమీలమ్మ, శ్యామల, లక్ష్మీ, పద్మ, ధనలక్ష్మి, మునిరత్నం, గరటారెడ్డి, బాబు, కునాటి రమణయ్య యాదవ్, పసల కృష్ణయ్య, మెహబూబ్ బాషా, మొగరాల గణేష్, బత్తి శెట్టి, శంకర్, అట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవకు నన్ను ఆశీర్వదించండి





**తిరుపతికార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ప్రతి వీధి ప్రతి సమస్య నాకు తెలుసు మీకు సేవ చేసేందుకు మీ ముందుకు వస్తున్నాను. మీ సేవకుడిగా నన్ను ఆశీర్వదించి ఆదరించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దాసరిమఠం, ఉపాధ్యాయ నగర్ ప్రజలతోను, సున్నపువీధి పండ్ల వ్యాపారులతో శనివారం భూమన అభినయ్ కలిసి తనను రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే తిరుపతిని మరింతగా అభివృద్ధి చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ 26వ వార్డులో ఎన్నడూ లేని విధంగా సున్నపువీధి, జబ్బార్ లేఔట్, గంగమ్మ గుడి రోడ్డు, భూపిరాట్టి మార్గము, బండ్లవీధి రోడ్డు అభివృధి చేసామని, తద్వారా పూర్తి మౌలిక సదుపాయాలతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని వివరించారు. అదేవిధంగా తాతయ్య గుంట గంగమ్మ దేవాలయం, తాళ్ళపాక పెద్ద గంగమ్మ దేవాలయం పునర్నిర్మాణాలు చేయగలిగామని, తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీలెఫ్ట్ రోడ్లు, స్లిప్వే రోడ్లు, అన్ని వార్డులలో సిసి రోడ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున నగర విస్తరణ చేయగలిగామని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా తిరుపతి నగరాన్ని ప్రభుత్వం, మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో అభివృద్ధి చేసుకోగలుగుతున్నామని, ఎన్నో ఏళ్లుగా 22ఎ భూ రిజిస్ట్రేషన్ సమస్యను పరిష్కరించి స్థానిక ప్రజల చిరకాల కోరిక భూ హక్కు కల్పించగలిగామన్నారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో తిరుపతికి ఐటి కంపెనీలు తీసుకొచ్చేలా అడుగులు వేస్తున్నామని, తిరుపతి నగరంలో చిన్న క్రైమ్ కూడా జరగకుండా ప్రతిష్టాత్మకంగా ప్రతి వీధుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి 'క్రైమ్ ఫ్రీ సిటీ' గా మార్చేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా దాసరిమఠంలో శ్రీవేణుగోపాలస్వామి ఆలయాన్ని తాను గెలిచిన వెంటనే పునర్నిర్మాణం చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ నగర్లోని మిగిలిన అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తిరుపతి అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్న తనకు మద్దతిచ్చి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని అభినయ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాల్లో టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ తొండమనాటి వెంకటేష్ రెడ్డి, ఉదయ్ వంశీ, మన్నెం మునిరెడ్డి, కార్పొరేటర్లు తాళ్ళూరి రత్నకుమారి, బోకం అనీల్ కుమార్, తాళ్ళూరి ప్రసాద్, సురేంద్రనాథ్ రెడ్డి, బాలాజీ, జీవరత్నం, రాజేష్ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్టీసీ విజిలెన్స్ డీఎస్పీ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ విజిలెన్స్ డీఎస్పీ ధర్మతేజ దర్శించుకున్నారు.ఆయన్ను ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, ఈ.ఓ చంద్రమౌళి, ప్రధాన అర్చకులు ఆలయ సాంప్రదయాలతో స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మతేజ మాట్లాడుతూ తమ వంతుగా భక్తుల సౌకర్యార్థం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి, ఈ.ఓ చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





భద్రత దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

## ఘనంగా జాతీయ భద్రతా దినోత్సవం

- వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు అరికట్టాలి
- శ్రీకాళహస్తి బ్రేక్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో విక్రమ్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ మానవ తప్పిదం వల్ల అధిక శాతం రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తగిన జాగ్రత్తలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న రహదారి ప్రమాదాలలో అధిక శాతం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్లు వాడడం వల్ల ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు రహదారి భద్రతపై కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో రవాణా శాఖ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సమాఖ్య కాలమాని ఆవిష్కరణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామ వార్డు ఉద్యోగుల సమాఖ్య కాలమానిని పలమనేరు ఎన్జీఓ హోంలో ఎన్జీఓ సంఘ అధ్యక్షుడు ఆనందబాబు, కార్యదర్శి జయమ్మ, వి డబ్ల్యూ ఎస్ ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి, జిల్లా అధ్యక్షులు రమణల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల సంఘం నిబద్ధతతో పని చేస్తుందని పేర్కొన్నారు. సరెండర్ లీవు బిల్లులు ఆమోదించాలని, వివిధ రకాల సర్వేలతో ఉద్యోగులను తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని దీనిని తగ్గించాలని, నోషనల్ ఇంక్రిమెంట్ లు మంజూరు చేయాలని, సిపిఎస్ మినహాయించిన మొత్తాలను ఖాతాలలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలంధర్ నాయుడు, వల్లెమ్మ, దామోదరం నాయుడు, రాజు, హైదర్, జయకుమార్, పూర్ణిమ,రేవతి, బిందు ,సుదీర్, రఘురాం, బాలజి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి విద్యార్థినికి బంగారు పతకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న ఆక్స్ ఫర్డ్ పాఠ శాలలో ఆరో తరగతి చదువు తున్న పి. రిషిత మూడు విభా గాలల్లో బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించి నట్లు కరస్పాండెంట్ మధుసూ దన్ రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని రిషిత ఆరంజ్ గ్లోబల్ సైన్సు ఒలింపియాడ్ 2023 -24 పోటీల్లో బంగారు పతకం సాధించడంతోపాటు గణిత పోటీల్లో రజత పతకం, వ్యాసరచన పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని రిషిత వారి తల్లిదండ్రులు శంకర్, ప్రవీణలను అభినందించారు.



బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించిన విద్యార్థిని రిషిత

## ఉత్తమ అవార్డు సేవా గ్రహీత కృష్ణమూర్తి



**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమల తిరుపతి దేవస్థానంకు విచ్చేసిన యాత్రికులకు మెరుగైన సేవలు అందించిన విష్ణు నివాసం మేనేజర్ కృష్ణమూర్తి ఉత్తమ సేవ ప్రశంసలు పొందారు. శుక్రవారం టీటీడీ పరిపాలన భవనం ఆవరణంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు గ్రహీత కృష్ణమూర్తికి అధికారులు, సహచర ఉద్యోగులు అభినందించారు.

# భక్త కవయిత్రి తరిగొండ వెంగమాంబకు ఘన నివాళులు

### - అలరించిన సాహిత్య సంగీత స్వరాంజలి కార్యక్రమం

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి',శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా శనివారం మహిళా విశ్వవిద్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రఖ్యాత కవయిత్రి, తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రగాఢ భక్తురాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం సంగీత, సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ డా.సాయికృష్ణ యాచేంద్ర, టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్,శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య భూమన కుసుమ కుమారి,వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేపూరి భారతి, కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి మధు జ్యోతి, వెంగమాంబ రీసెర్చ్ స్కాలర్ గంధం శంకర్రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి, తమ పరిధిని విస్తరిస్తూ శ్రీవాణి ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దేపూరి భారతి మాట్లాడుతూ మహిళా విశ్వ విద్యాలయంలో మహిళా కవయిత్రి గురించి ఓ అద్భుత కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ మహిళా విద్యార్థినిలకు ఇది ఎంతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు. విశ్వావిధ్యాలయంలో తరిగొండ వెంగమాంబ సంగీత స్వరాంజలి ఏర్పాటు చేసినందుకు శ్రీసిటీకి కృతజ్ఞతలు తెలిపారు. భక్త కవయిత్రి వెంగమాంబ గొప్పదనం గురించి పలు విశేషాలను పంచుకున్నారు. ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి మధు జ్యోతి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలు, ఆమె కళాత్మక భావాలు, భక్తి ప్రగాఢమైన సమ్మేళనాన్ని వివరించారు. శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్ మాట్లాడుతూ కవయిత్రి జీవితం, సాహిత్య రచనలు,విశిష్ట లక్షణాల గురించి విశదీకరించారు. విద్వాంశుడు, స్వరకర్త, గాయకుడు, టిటిడి శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్ డాక్టర్ సాయికృష్ణ యాచేంద్ర నేతృత్వంలో వెంగమాంబకు నివాళి,ఆమె



రచనల స్వరకల్పన కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేసింది. డా.కుసుమ కుమారి మాట్లాడుతూ 'వెంకటాద్రి మహిమ' పురాణం నుంచి 'ద్విపద భాగవతం'వరకు ఆమె రచనలు సరళత, స్పష్టత, ప్రగాఢ భక్తితో ప్రతిధ్వనిస్తాయన్నారు. శ్రీవేంకటేశ్వరునిపై ఆమెకున్న అమోఘమైన విశ్వాసం 'ముత్యాల హారతి'లో వ్యక్తమైందని,ఇది నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆచరిస్తున్నట్లు తెలిపారు. తిరుమలలో ఆచరిస్తున్న రోజువారీ సేవ, వెంగమాంబ ఆధ్యాత్మిక వారసత్వానికి శాశ్వత నివాళిగా ఆమె పేర్కొన్నారు.సనాతన ధర్మాన్ని సవాలు చేయడంలో, లింగ సమానత్వం, కుల ఆధారిత వివక్షను తిరస్కరించడం వంటి ప్రగతిశీల ఆలోచనలను సమర్థించడంలో ఆమె ధైర్యాన్ని కొనియాడారు. వెంగమాంబపై పరిశోధకుడైన శ్రీ గంధం బసవ శంకర్రావు వెంగమాంబ కీర్తనలపై స్వరకల్పన చేసిన కొన్ని పాటలకు చక్కని విశ్లేషణలు అందించగా, యువ గాయకులు మల్లాది అనూష, సుష్మ, పవిత్ర, శివ శ్రవణ్, నరేష్ వాటిని ఆలపించారు.వీరికి వాయిద్య కళాకారులు అద్భుతమైన సహకారాన్ని అందించారు. అద్భుత కీర్తనలను గానాలాపన చేశారు.సాహిత్య సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేస్తూ స్ఫూర్తిదాయకంగా సాగిన ఈ కార్యక్రమంలో విశిష్ట ఆహ్వానితులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.మహిళా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఇంచార్జి డాక్టర్ సుభాషిణి,శ్రీసిటీ పీఆర్వో పాలేటి బాలాజీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. శ్రీసిటీ పీఆర్వో రవీంద్రనాథ్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

### ఘనంగా వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి

# దయాసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజక వర్గం పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పెనుమూరులో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చుతూ మహాసముద్రం దయాసాగర రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. భారీ ఎత్తున కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నా జీవితం అంకితం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కార్వేటినగరం ధనంజయ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి కంచర్ల చక్రవర్తి నాయుడు, వైస్ ఎంపీపీ కోదండన్, పెనుమూరు ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిని, మాజీ ఎంపీపీ మార్కొండయ్య, తాటిమాకులపల్లె ఎంపీటీసీలు శివలింగం, మండల బూత్ కమిటీ కన్వీనర్ కామసాని లోకేష్ రెడ్డి, రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దూది శంకర్, చింతపెంట సర్పంచ్ కోదండరామి రెడ్డి, మాజీ సర్పంచ్ లు నాగిరెడ్డి నరసింహారెడ్డి, పులిచెర్ల ఈశ్వర్ రెడ్డి, కలవగుంట దొరస్వామి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గంధం ముని, రామాపురం రాజారెడ్డి, మిట్టూరు దేవరాజులు రెడ్డి, పైపల్లె మోహన్ రెడ్డి, సురేష్ రెడ్డి, నీరజాక్షలు రెడ్డి, కలవగుంట సర్పంచ్ రామచంద్ర భూపతి, నక్క సుబ్రమణ్యం రెడ్డి, పులికల్లు బాలాజీ రెడ్డి, మండల ఆటో యూనియన్ అధ్యక్షులు జంబుగోళం సంజీవి, పెనుమూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు జ్యోతినాథ్, కంచర్ల నాదముని నాయుడు, దొండపాటి మునికృష్ణ నాయుడు, భీమినేని సుధాకర్ నాయుడు, నరిగిపల్లె వీరభద్ర, ఎలుంగుండ్లపల్లె సుధాకర్ రెడ్డి, తేనెపల్లె ఉమాపతి, కామసాని పద్మనాభ రెడ్డి, కొటార్లపల్లె ఈశ్వర్, ఎద్దల ప్రభాకర్ రెడ్డి, పోగల గుణశేఖర్, పాల్యం కొత్తూరు సుబ్రహ్మణ్యం రెడ్డి, పులికింటి విశ్వనాథం, పయని, మట్టిగోళం చెంగల్ రాయులు, కొటార్లపల్లె చిరంజీవి, వేల్కూరు రామచంద్రా రెడ్డి, రెడ్డివారి విజయసింహారెడ్డి, కంబాలచేను వాసుదేవరెడ్డి తతలు పాల్గొన్నారు.



పెనుమూరులో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న వైకాపా శ్రేణులు

## మహిళా వర్సిటీలో ఓరింటేషన్

**తిరుపతికార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో వాటర్ సమీకరణ కార్బన్ తటస్థతపై ఇంటర్న్‌షిప్‌కు విద్యార్థులకు ఓరింటేషన్ కార్యక్రమాన్ని కార్పొరేషన్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ సిబ్బంది రవి అనిల్ విచ్చేసి ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ 0 వాటర్ డిశ్చార్జి మసర్మెంట్ గురించి అవగాహన కల్పించారు. యూనివర్సిటీ లో 0 డిశ్చార్జ్ వాటర్ హబ్ గా చేయాలనే ట్రైనింగ్ లో భాగంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వి ఉమా, డాక్టర్ పి. తవిత తులసీ, ప్రొ.లలిత కుమారి, డాక్టర్ మల్లేశ్వరమ్మ ఎస్.వజీహా భాను, విద్యార్థినులు పాల్గొన్నారు.





## బెండన కుప్పంలో చీరల పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని బెండన కుప్పం 121 పెద్దూరు జేబీ కొత్తూరు రేగడిదిన్నెపల్లి నలపరెడ్డూరు గ్రామంలో ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ సతీమణి దుర్గ కు గ్రామస్తులు సాదర స్వాగతం తెలిపారు.ఆమె ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలోని మహిళలకు పసుపు కుంకుమ, చీరను అందించారు, కుప్పం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నారని రాబోవు ఎన్నికలలో నా భర్త భరత్ ను మీ యొక్క కుటుంబంలో ఒక సభ్యుడిగా భావించి మీ అందరి ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు స్టేట్ డైరెక్టర్ చంగప్ప సర్పంచ్ లు వెంకటరామిరెడ్డి గోపాల్ఎంపీటీసీ లు రవికుమార్ వనిత మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వివాహిత మృతి



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న మృతి చెందిన సంఘటన శని వారం చోటుచేసుకుంది. వివాహిత మృతి సమాచారం తెలుసుకున్న ఈస్ట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈస్ట్ పోలీసులు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వివాహిత మహిళ జ్యోతిక (23) రెండు సంవత్స రాల క్రితం వివాహం చేసుకొని అశోక్ నగర్లో కాపురం ఉంటుంది. విషయం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. జ్యోతిక ఆత్మహత్యకు కారణమైన భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతి చెందిన మహిళ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థిని ఆత్మహత్య



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** టీటీడీ శ్రీనివాసం వసతి సముదాయాలు వెనకాల ఉన్న నారాయణ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శని వారం చోటుచేసుకుంది. ఈస్ట్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం, పన భాకం పంచాయితీలోని అరిగి వారి పల్లి చెందిన లేట్ నాగరాజు కుమార్తె ప్రశాంతి 17 నారాయణ కళా శాలలో ఎంపీసీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. గతంలో ఇంటర్ పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చి ఫెయిల్ అవ్వడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఈస్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 29వ తేదీలోపు అపరాధ రుసుముతో ఇంటర్మీడియట్ ఫీజు చెల్లించవచ్చు

**- జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యా శాఖ అధికారి సయ్యద్ మౌలా**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్ మీడియట్ చదువుతున్న ప్రవేట్, రెగ్యులర్ విదార్థులు ఇంకనూ ఎవరైనా పరీక్ష ఫీజు చెల్లించకుండా ఉంటే, వారికి తత్కాల్ ద్వారా మూదు వేల రూపాయల అపరాద రుసుముతో ఈ నెల 29వ తారీకు లోపల సంబంధిత కళాశాల ద్వారా చెల్లించ వచ్చునని, ఈ ఆఖరి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించు కోవాలిని చిత్తురు జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యా శాఖ అధికారి సయ్యద్ మౌలా ఒక ప్రకటనలు తెలిపారు.

## జాబ్ మేళా

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సబ్ ఎంప్లాయ్మెంట్ ఆఫీస్ తిరుపతి వారి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తారీఖున మంగళవారం పద్మావతి పురం నందు ఉన్న గవర్నమెంట్ ఐటిఐ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపోలో ఫార్మసీ నందు రిటైల్ ట్రైనీస్, ఫార్మసిట్‌గా పనిచేయుటకు ఎస్ ఎస్ సి, ఇంటర్, ఎనీ డిగ్రీ, బీఫార్మసీ ఎం ఫార్మసీ వాళ్లు కూడా అప్లై చేసుకోవచ్చు అన్నారు.

# సమాజంలో మార్పుకి వెంగమాంబ భక్తి సాహిత్యం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక, శ్రీవాణి-శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ సంయుక్తంగా నిర్వహించిన "మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి"శనివారం సావేరి సెమినార్ హాలులో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సభాధ్యక్షులుగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య దేపూరు భారతి మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో కలుషితమైన సమాజంలో మార్పు తీసుకురావడానికి వెంగమాంబ భక్తి సాహిత్యం ఎంతో అవసరమని తెలిపారు. తరిగొండ వెంగమాంబకు శ్రీవేంకటేశ్వర స్వామి తోనే అంతటి ప్రభావం లభించిందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయం కుప్పం విసి ఆచార్య కొలకలూరి మధు జ్యోతి మాట్లాడుతూ వెంగమాంబ వేదాంతాత్మకమైన అంశాలను గురించి తెలియజేశారు. ఈమె జీవితం భక్తి, సాహిత్యం రెండింటి పై ఆధారపడి ఉంటుంది. వెంగమాంబలోని విప్లవాత్మక కోణాన్ని ఆమె కొనియాడారు. వెంగమాంబ భగవద్దర్శనాన్ని పొందిన స్థితిని ఈమె వివరించారు. భగవంతుని ఆరాధించడం వేరు, భగవంతుని సొంతం చేసుకోవడం వేరు ఈ రెండు కోణాల్లోని లోతుల్ని ఆమె వివరించారు. వెంగమాంబ భక్తి ఆమె ఒక్కరి దగ్గరే ఆగలేదు సమాజమంతా ప్రతిఫలించింది. వెంగమాంబ సాహిత్య సేవలో భక్తి, శృంగార, వేదాంత రచనా తీరును కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన డా.రవీంద్ర సన్నారెడ్డి శ్రీసిటీ డైరెక్టర్ వెంగ మాంబ భక్తి సాహిత్య స్వరాంజలి లాంటి కార్యక్రమాలు మరిన్ని జర గాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఉపన్యాసకులుగా విచ్చేసిన ఆచార్య భూమన కుసుమ కుమారి మాజీ ఉపకులపతి, శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం సమాజంలో ఎంతో విలువలు తగ్గిపోతున్న నేటి తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరగాలని కోరారు. వెంగమాంబ గురించి స్త్రీలుగా ఆలోచించాల్సిన దృష్టి కోణమని, ఆ రోజుల్లో స్త్రీలకు చాలా కట్టుబాట్లు ఉండేవని, వెంగమాంబ వెంకటేశ్వర భక్తిని మార్గంగా ఎంచుకున్నారని తెలిపారు. వెంగమాంబ జీవితంలోని భక్తి , వైశిష్ట్యతత్వాన్ని వర్ణిస్తూ భక్తి వెంగమాంబలో పరమావధి అని చెప్పారు. వెంగమాంబ రాసిన వెంకటాచల మహత్యం పుస్తకం అని తెలిపారు. భగవంతుడు నాతో పలికించిన పలుకులే నేను పలుకుతున్నానని వెంగ మాంబ చెప్పిన తీరును ఆమె విసదపరిచారు. ఈ కార్యక్రమానికి విచ్చే సిన భూమన్ మాజీ సంచాలకులు, టీటీడీ మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే తరిగొండ వెంగమాంబ ఒక ధీర వనితగా తన భక్తి తత్వరతను చాటింది. తరిగొండ వెంగమాంబ లోని హేతువాద దృష్టిని ఆయన వివరిస్తూ 250 సంవత్సరాల క్రితం ఎన్నో పుస్తకాలు రాసిన ఆమెలోని రచయితను ఆయన కొనియాడారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వీరిని తీర్చిదిద్దుకోవడానికి వెంగమాంబ జీవితం ఒక సాధనమని ఆయన తెలిపారు. వెంగమాంబ గురించి తెలుసుకుంటే విద్యార్థినులంతా ధీరోధాత్తావనితలుగా కీర్తికెక్కి అవకాశం ఉందని తెలిపింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశ్లేషకులు డా. సాయి కృష్ణ యాచేంద్ర చైర్మన్, ఎస్వి బిసి, టిటిడి మాట్లాడుతూ వెంగమాంబ సంగీతం దాని విలువలు తెలియజేస్తూ ఎన్నో పాటలను వివరించారు. శ్రీగంధం బసవ శంకరరావు వెంగమాంబ సాహిత్య పరిశోధకులు వెంగమాంబ సంకీర్తనలను గురించి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డా. వై సుభాషిని ఆహ్వానం పలికి వక్తలను పరిచయం చేశారు. శ్రీ.సి రవీంద్రనాథ్, వివిధ భాగాల ఆచార్యులు, విద్యార్థినులు, సాహితీ ప్రియులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం విక్రయదారుడు అరెస్టు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని శని వారం అరెస్టు చేసి అతని వద్ద నుండి 10 అక్రమ మద్యన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శివప్రసాద్ రెడ్డి అక్రమ మద్యం వికయదారుల వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి డిఎస్పి యశ్వంత్ ఆధ్వర్యంలో ఆక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. బ్రాహ్మణపట్టు గ్రామంలో అక్రమ మద్యం విక్రయం సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ మేరకు బ్రాహ్మణపట్టు లోని తన ఇంటి వద్ద అక్రమ మద్యం విక్రయిస్తున్న మణికంట అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 10 రాయల్ ప్యాలిస్ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేకముగా మద్యం అమ్మకాలు చేస్తే వారిని కఠీన చర్యలు తీసుకుంటామని సి శివప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై చిరంజీవి ఉన్నారు.

## బీసీలకు టీడీపీ చేసింది ఏమీ లేదు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ శ్రేణు లు నిర్వ హించిన జయహో బిసి కార్యక్రమం కేవలం బిసి ఓటర్లను మభ్యపెట్టి వారి యొక్క ఓట్లను తెలుగుదేశం పార్టీ పొందాలని కుట్ర తోనే యొక్క కార్యక్రమాన్ని నిర్వహించారే తప్ప బిసిలపై ఉన్న ప్రేమతో కాదని వైసీపీ మండల కన్వీనర్ దండపాణి తెలిపారు. ఇం తవరకు బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చేసింది ఏమీ లేదని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారికి గుర్తింపు తెచ్చి వారి పురోగతికి ఈ ప్రభుత్వం సహకరించిందని తెలిపారు. అనంతరం జడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా పోటీ చేసి వారి తరపున కొంతమంది పెత్తందారులు అధికారాన్ని చలామణి చేస్తున్నారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిసి కులస్తులకు ఏ విధమైన మేలు చేయలేదని అన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి శ్రీనివాసులు, ఎంపీపీ వ సుంధర కోదండ రెడ్డి స్టేట్ డైరెక్టర్‌లు పెద్దన్న సుకుమార్ వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, జిల్లా బిసి ఉపాధ్యక్షుడు భద్రప్ప, జిల్లా బీసీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నాయకులు చలపతి మురుగేష్ గజ్జల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు నంది, జాతీయ సేవా రత్న పురస్కారాలు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు తొమ్మిది మంది జాతీయస్థాయి నంది, సేవారత్న పురస్కారాలు అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పురస్కార ప్రధానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్‌ఫరీద్‌బాబా, హసీనాబాను జాతీయ సేవా రత్న పురస్కారం, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, శ్రీ నటరాజ కూచిపూడి కళా మందిరం నిర్వాహకురాలు, ప్రముఖ నృత్య కళాకారిణి హరితా నగేష్, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, రచయిత్రి, యాంకర్ ఎస్. స్రవంతి, ఉపాధ్యాయుని, రచయిత్రి కె.గాయత్రిదేవి, గాయకులు ఎం. నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీ నటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్ దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మీ సామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, నిర్మాత గుర్రపు విజయ్ కుమార్ లు హాజరు అయ్యారు.





## నవరత్నాలు ద్వారా మహిళలను
# ఆర్థికంగా అభివృద్ధి చేసిన సీఎం జగన్

**- ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమమే జగనన్న ధ్యేయం**
**- డిప్యూటీ సీఎం నారాయణస్వామి**

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** నవరత్నాలు పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలను ఆర్థికంగా ఆదుకుంటున్నారని ఎస్సీ,ఎస్టీ బీసీల సంక్షేమమే జగనన్న ధ్యేయం అని డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి కె. నారాయణస్వామి అన్నారు. శనివారం ఎస్.ఆర్‌పురం మండల పరిషత్ కార్యాలయాల్లో 4వ విడత వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి తులసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి, బి.సి ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, పేద మహిళలను వారి కుటుంబాలను నవరత్నాలు పథకం ద్వారా ఆర్థికంగా పరిపుష్టం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఒక కొడుకుగా, మేనమామగా, అన్నగా, మనవడిగా, తమ్ముడిగా సేవలందిస్తున్నారన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చి ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన అందిస్తున్నామని, సాంకేతిక విద్యానంలో విద్యా బోధన కొరకు 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ట్యాబ్ లు ఉచితంగా అందించడం జరుగుతున్నదన్నారు.



ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాలు అందించి ఇళ్ళు నిర్మించుకోవడానికి సహాయం చేస్తున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన అందిస్తున్నరన్నారు. 4వ విడత వై. యస్. ఆర్‌ఆసరాలో భాగంగా 814 స్వయం సహాయక సంఘాలకు ఏడు కోట్ల 48 లక్షల రూపాయల మెగా చెక్కులను ఉప ముఖ్య మంత్రి పంపిణీ చేశారు.వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి తులసి , ఎస్ఆర్ పురం మండలం ఎంపీడీఓ కృష్ణయ్య తహసిల్దార్ బెన్నూ రాజు, ఏపీఎం రోజా ఎంపీపీ సరిత, డిసిసిబి డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య విజయ్ బాబు జనార్ధన్ గురువారెడ్డి మనీ ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసీపీ ఆత్మీయ సమ్మేళనం

**- మంత్రిచే సిద్ధం పోస్టర్ ఆవిష్కరణలో వైసీపీ నాయకులు**

**సత్యవేడు/వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని పిఎల్ఆర్ కన్వర్షన్ హాల్‌లో సత్యవేడు నియోజకవర్గం వైసీపీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం, తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సత్యవేడు, నారాయణ వనం, బి ఎన్ కండ్రిగ, కేవీబీపురం, పిచ్చాటూరు, వరదయ్యపాలెంకు చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించే భాద్యత ప్రతి ఒక్కరూ తమ భుజస్కందాలపై వేసుకోవాలన్నారు. మీకు నేను ఎల్లవేళలా జవాబుదారిగా, తోడుగా ఉంటానని పెద్దిరెడ్డి అన్నారు.సిద్ధం పోస్టర్ ను మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ గురుమూర్తి, వైసీపీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంలో కార్యకర్తలల్లో ధీమా కల్పించిన పెద్దిరెడ్డికి మండల కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, పంచాయతీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# మార్కండేయ తీర్థం పనులు వేగవంతం చేయండి

**- దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయాలైన మార్కండేయ తీర్థం ఆలయం పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ దేవస్థానంకి దేవాలయాలైన వెయ్యి లింగాల కోనలో మార్కండేయ తీర్థం ఆలయము కుంభాభిషేకం పనులను వేగవంతం చేయాలని అధికారులకు మరి కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పది రోజుల్లో మార్కండేయ తీర్థం కుంభాభిషేకం నిర్వహిస్తున్న కాబట్టి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ యొక్క అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత పరిమాణాలు ఉండే విధంగా చూసుకోవాలి తెలియజేశారు. అదేవిధంగా ఏర్పడిన జలపాతాన్ని కూడా శుభ్రం చేసి ఆధ్యాత్మిక ఉట్టిపడేలాగా ఉండాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా భక్తులు వచ్చి వనభోజనాలు కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈ పవన్ కుమార్ వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్లు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలలోగా జిల్లా కోర్టు భవన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**- రాష్ట్ర హైకోర్టు జడ్జి రావు రఘునందన రావు**

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి నెల చివరకల్లా జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయ మూర్తి జస్టిస్ రావు రాఘనందన రావు పేర్కొన్నారు.శనివారం మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. బీమారావు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, ఆర్అండ్‌బి, ఎస్ ఈ ఉమామహేశ్వర రెడ్డితో కలసి జిల్లా కోర్టు సముదాయం నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత తో కూడిన పరికరాలను ఉప యోగించి పనులు పూర్తి చేసి ఫిబ్రవరి నెల చివరకల్లా జిల్లా కోర్టు భవనాన్ని అందజేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.కోర్టు భవనంలో జరుగుతున్న పనులు, వాటికి ఉపయోగిస్తున్న వివిధ రకాల వస్తువులు, కోర్టు హాల్స్, లిఫ్ట్ నిర్మాణ పనులు, కేసుల పరిష్కరం కోసం కోర్టు వచ్చే వారికి తాగునీరు సౌకర్యాలకు సంబంధించి జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేసి అందజేయడం జరుగుతుందని ఆర్ అండ్ బి అధికారులకు జడ్జికి వివరించారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న రికార్డుల గదులను పరిశీలించిన సందర్భంగా పాత రికార్డుల వివరాలను గురించి జిల్లా న్యాయమూర్తి హైకోర్టు జడ్జికి వివరించారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి వెంట జిల్లా న్యాయ మూర్తులు, న్యావాదులు, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణ పనులు కొనసాగుతున్న చిత్తూరు జిల్లా కోర్టును పరిశీలిస్తున్న జస్టిస్ రావు రాఘనందన రావు



నిర్మాణ పనులు కొనసాగుతున్న చిత్తూరు జిల్లా కోర్టును పరిశీలిస్తున్న జస్టిస్ రావు రాఘనందన రావు

# జగన్ రెడ్డి ఎన్నికలకు ముందు ముద్దులు.. గద్దెనెక్కాక గుద్దులు

**- ఓటమికి సిద్ధంగా ఉండు జగన్**
**- టీడీపీ రా.. కదలిరా సభలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జగన్‌మోహన్‌రెడ్డి ఓడిపోవడానికి సిద్ధమంటూ



హోర్డింగ్‌లు వేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. శనివారం పీలేరులో జరిగిన టిడిపి "రా.. కదిలిరా" కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను గెలిపించాలనే జనసేన, టిడిపి కలిశాయన్నారు. కలయిక రెండు పార్టీల కోసం కాదని, రాష్ట్ర ప్రజల కోసమన్నారు. అంధకారంలో ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో వెలుగులు నింపడానికి పవన్ కళ్యాణ్, చంద్రబాబు నడుం బిగించారన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ పోరాడారన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆశయం, అభివృద్ధి కలిగిన పవన్ కళ్యాణ్, చంద్రబాబులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ల్యాండ్, శ్యాండ్, బ్రాండ్‌ల పేరు చెప్పి దోచుకుంటున్నారని తెలిపారు. తల్లిని, చెల్లిని చూడని వ్యక్తి రాష్ట్రాన్ని ఎలా పరిపాలిస్తాడని ఎద్దేవా చేశారు. జగన్ వదిలిన బాణం ఆయన్నే ఎక్కుపెట్టిందని చలోక్తులు విసిరారు.

# గోవింద సంకీర్తనలతో మార్మోగిన తిరునగరం

**తిరుపతి కార్పొరేషన్‌మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో అడుగడుగునా భక్తిభావం కనబడుతుంది...నిత్య గోవిందా నామ స్మరణ వినిపిస్తుంది..రాయలసీమ రంగస్థలి కళాకారులు ప్రతి శనివారం నగర సంకీర్తన చేయాలని సంకల్పించారు. ఈ క్రమంలో శనివారం వేకువజామున స్నానమాచరించి గోవింద నామాలు ధరించి గోవింద నామ సంకీర్తనలు చేస్తూ గోవిందరాజ స్వామి ఆలయ మదవిధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ పర్యటించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుపతిలో భగవంతుని సంకీర్తన చేయడం లేదా భజన చేయడం ఎంతో పుణ్యాన్ని



ఇస్తుందన్నారు. తిరుపతి లాంటి పుణ్యక్షేత్రంలో పుట్టడం లేదా జీవించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు వాసు, సుబ్రహ్మణ్యం రెడ్డి కొండే చెంగారెడ్డి పొన్నాల జేజిరెడ్డి, శంభోల హరినాథ్, ధనంజయుల రెడ్డి, నరసింహారెడ్డి, సాగర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కళాకారులు భక్తులు ఉన్నారు.







అనంతపురం జిల్లాలో కియా మోటార్ పరిశ్రమ పెట్టి 12 లక్షల కార్లు ఉత్పత్తి చేశాం. ఇక్కడ తయారైన కార్లు ప్రపంచ వ్యాప్తంగా తిరుగుతున్నాయి. వైసీపీ వారు అమర్ రాజాను తరిమేశారు. మేం రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చాం. వారు పరిశ్రమలను తరిమేశారు. మళ్లీ ఉద్యోగాలు కావాలా? వద్దా? జాబు కావాలంటే బాబు రావాలి. బాబు రావాలంటే సైకిలెక్కండి, టీడీపీ, జనసేన జెండా పట్టండి. మీ జీవితాల్లో వెలుగు తెస్తాం. మీ భవిష్యత్తుకు భరోసా ఇస్తాను. మీరు సిద్ధమా? మీరు సిద్ధమైతే నేను సిద్ధం















# రా! కదలిరా!!

## తెదేపా సభ దృశ్యమాలిక

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఆర్టీవో

**వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి : రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**రహదారుల భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ తెలిపారు. రహదారులపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరిస్తే ప్రమాదాలు నివారించవచ్చని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి అన్నారు. రవాణా శాఖ కార్యాలయంలో శనివారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ర్యాలీని చేపట్టారు. తల్లిదండ్రులు అడిగిన వెంటనే పిల్లలకు ఖరీదైన వాహనాలు కొనివ్వడంతో పాటు వారికి భద్రత విషయాలను తెలియజేస్తూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తెలియజేయలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను కాపాడడానికి 108కి సమాచారం ఇవ్వాలని, మన ఒక కుటుంబాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సుబ్రమణ్యం, కుసుమ, శ్రీనివాసులు, ట్రాఫిక్ పోలీసులు, జిల్లా రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట నమోదును తనిఖీ చేసిన వ్యవసాయసంచాలకులు సుబ్రమణ్యం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం లోని సంతవేలూరు,సియల్ఎన్ పల్లి,కళత్తూరు గ్రామాల్లో పర్యటించి ఈ పంటలో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ సుబ్రమణ్యం, వ్యవసాయ అధికారిణి సుహార్ లత, విస్తరణ అధికారి ప్రవీణ్,వ్యవసాయ సహాయకులు పవన్, జ్యోతి, రెడ్డిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## బోన్ క్యాన్సర్ తో మహిళ మృతి..

కల్లూరు మేజర్ న్యూస్..చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మంగళంపేట బండకాడ వడ్డిపల్లి కి చెందిన చంద్రయ్య భార్య కోకిల 42 సంవత్సరాలు బోల్ క్యాన్సర్ తో మృతి చెందడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి బండ కాడ వడ్డేపల్లి కి చెందిన చంద్రయ్య భార్య గత కొంతకాలంగా ఆరోగ్యంగా బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో లక్షరాది రూపాయలు ఖర్చు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన మెడికల్ బిల్లులు కూడా తీసుకొని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని విన్నవించటం జరిగింది. చంద్రయ్య కుటుంబానికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రయ్య పేద కుటుంబంలో భార్య కోకిల మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అందుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.